www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 సంచిక: 205 హైదరాబాద్ ఆదివారం 16-11-2025 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవికి 14 రోజుల రిమాండ్

తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్

దేశ వ్యాప్తంగా పలు సినిమాలు, ఓటీటీ కంటెంట్లను పైరసీ చేస్తున్న ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవికి నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కూకట్‌పల్లిలోని ఓ ఫ్లాట్‌లో ఉండగా రవిని.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇవాళ నాంపల్లి కోర్టులో హాజరు పర్చగా.. న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు. సినిమాలు పైరసీ చేసి ఇమ్మడి రవి రూ.కోట్లు సంపాదించిన విషయం తెలిసిందే.



## హరీశ్‌రావు బీఆర్ఎస్ లో ఉంటూ పార్టీని మోసం చేశారు

**హరీశ్‌రావు నైజం మోసం చేయడమేనన్న కవిత**

**పార్టీలో ఉంటూనే హరీశ్ ద్రోహం చేశారని ఆరోపణ**

**కేటీఆర్ సోషల్ మీడియా వదిలి బయటకు రావాలని హితవు**

తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మోసం చేయడమే ఆయన నైజమని, పార్టీలో ఉంటూనే ద్రోహం చేశారని ఆమె ఆరోపించారు. ఈరోజు మెదక్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఓటమికి కారణం తాను కాదని తప్పించుకోవడం హరీశ్‌రావుకు అలవాటని, ఆయన గురించి ..మిగతా 2లో



## కులతత్వ విషం చిమ్మిన వారిని తిరస్కరించారు


**విపక్ష పార్టీలపై తీవ్ర స్థాయిలో మండిపడిన ప్రధాని మోడీ..**

**కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వాళ్లను బీహారీలు తిరస్కరించారు..**

**కాంగ్రెస్ పార్టీపై జాతీయ స్థాయి నాయకులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు**

నేషనల్‌బ్యూరో, సిద్దిపేట పవర్

సూరత్‌లో స్థిరపడిన బీహారీలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మరోసారి స్పందిస్తూ.. విపక్ష పార్టీలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వారిని, ముస్లిం లీగ్ మావోయిస్టు భావజాలం కలిగిన వారిని ఇక్కడి ప్రజలు తిరస్కరించారని తెలిపారు. అలాగే, పదేళ్ల నుంచి వరుస ఓటములపై రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ..మిగతా 2లో





## సీఎం రేవంత్‌రెడ్డితో విన్ గ్రూప్ సీఈవో భేటీ..

**రాష్ట్రంలో పరిశ్రమ ఏర్పాటుకు ఆసక్తి**

**ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి**

**తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి**

**ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటుకు విన్ గ్రూప్ సంస్థ వెల్లడి**

తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ..మిగతా 2లో

## కేసీఆర్ మాట్లాడితే ప్రవచనాలు, రేవంత్ మాట్లాడితే బూతులా?

**జూబ్లీహిల్స్ ఓటమి తర్వాత కూడా కేటీఆర్ అహంకారం తగ్గలేదన్న దయాకర్**

**ఆయన వల్ల బీఆర్ఎస్ పతనం కావడం ఖాయమని వ్యాఖ్య**

**రేవంత్ రెడ్డి ముందుండి కాంగ్రెస్‌ను గెలిపించారని కితాబు**



తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో ఓటర్లు చావుదెబ్బ కొట్టినా కేటీఆర్ అహంకారం ఇంకా తగ్గలేదని ఆయన ఎద్దేవా చేశారు. రాజకీయంగా పతనావస్థలో ఉన్నప్పటికీ ఆయన తీరు మారకపోవడం విచారకరమని అన్నారు. కేటీఆర్ వల్ల బీఆర్ఎస్ పార్టీ పతనం కావడం ఖాయమని జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నీ తానై కాంగ్రెస్ అభ్యర్థి ..మిగతా 2లో

## రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల్లో రికార్డు స్థాయి వృద్ధి

ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణ వేగవంతమైన అడుగులు

గ్లోబల్ సప్లై చెయిన్ మార్పుల్లో తెలంగాణకు భారీ అవకాశాలు

రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల్లో రికార్డు స్థాయి వృద్ధి

టాటా, సాఫ్రాన్, జీఎస్‌డబ్ల్యూ వంటి దిగ్గజాల పెట్టుబడులు : శ్రీధర్ బాబు



## ఆడబిడ్డల వైపు చూడాలంటేనే భయపడాలి..

**మహిళా సంఘాలకు మరింత శక్తి**

**అన్యాయాలపై ఆడబిడ్డలకు అండగా నిలవాలని పిలుపు**

**ఇందిరా మహిళా శక్తి బలోపేతానికి నవంబర్ 19న భారీ కార్యక్రమాలు**

**మహిళా సమాఖ్యలకు యూనిఫామ్ చీరలు..**

**సంఘాల ఐక్యతకు ప్రతీక : మంత్రి సీతక్క**



## 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది

**పార్టీ కార్యకర్తపై దాడి చేశారంటూ కేటీఆర్ ఆగ్రహం**

**మేం గతంలో ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలా చేయలేదని వ్యాఖ్య**

**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ**



తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్

జూబ్లీహిల్స్ ఫలితాలు వెలువడి 24 గంటలు కూడా గడవకముందే కాంగ్రెస్ గూండాయిజానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తాము కూడా ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలాంటి దాడులకు ..మిగతా 2లో

## కర్మ ఈజ్ బ్యాక్ అని నీ సొంత చెల్లే చెబుతోంది

**చింత చచ్చినా పులుపు తగ్గలేదన్నట్లు కేటీఆర్ తీరు ఉందన్న ఆది శ్రీనివాస్**

**జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినా అహంకారం తగ్గలేదని విమర్శలు**

**జూబ్లీహిల్స్ ప్రజల ముందు బీఆర్ఎస్ గిమ్మిక్కులు చిత్తయ్యాయని వ్యాఖ్య**





## కాంగ్రెస్ బలం కంటే.. నవీన్ యాదవ్ హవానే ఎక్కువ

**జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి బలం ఉంటే అజారుద్దీన్‌కు టిక్కెట్ ఎందుకివ్వలేదని ప్రశ్న**

**గెలిచింది రేవంత్ రెడ్డి కాదు.. నవీన్ యాదవ్ అన్న దాసోజు శ్రవణ్**

**ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై గెలిచారని ఆరోపణ**





## సీఎం రేవంత్‌రెడ్డితో విన్ గ్రూప్ సీఈవో భేటీ..

మొదటిపేజీ తరువాయి

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు.

## కేసీఆర్ మాట్లాడితే ప్రవచనాలు, రేవంత్ మాట్లాడితే బూతులా?

మొదటిపేజీ తరువాయి

నవీన్ యాదవ్‌ను గెలిపించారని కొనియాడారు. రాజకీయ విమర్శలపై కేటీఆర్ తీరును దయాకర్ తప్పుబట్టారు. కేసీఆర్ మాట్లాడితే ప్రవచనాల్లా, అదే రేవంత్ రెడ్డి బదులిస్తే బూతుల్లా వినిపిస్తున్నాయా? అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ మైత్రి ఉందని ఆయన ఆరోపించారు. "దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి" అని కేటీఆర్ విసురుతున్న సవాళ్లపై స్పందిస్తూ.. "అరెస్ట్ చేయడానికి దమ్ము



ఉండాల్సిన అవసరం లేదు, పోలీసులకు చెబితే ఆ పని వాళ్లే చేస్తారు" అని అద్దంకి దయాకర్ కౌంటర్ ఇచ్చారు.

## రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల్లో రికార్డు స్థాయి వృద్ధి

* ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణ వేగవంతమైన అడుగులు
* గ్లోబల్ సప్లై చెయిన్ మార్పుల్లో తెలంగాణకు భారీ అవకాశాలు
* రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల్లో రికార్డు స్థాయి వృద్ధి
* టాటా, సాఫ్రాన్, జేఎస్‌డబ్ల్యూ వంటి దిగ్గజాల పెట్టుబడులు : శ్రీధర్ బాబు

తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్

గచ్చిబౌలి ఐఎస్బీలో నిర్వహించిన ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు, ఏరోస్పేస్-డిఫెన్స్ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన మార్పులను తెలంగాణ తన అవకాశాలుగా మలచుకునే దిశగా కృషి చేస్తోందని చెప్పారు.

గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడితో ప్రపంచ దేశాలు నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం భారత్‌ను ఆశ్రయిస్తున్నాయని, ఈ మార్పులు తెలంగాణకు పెద్ద అవకాశమని



పేర్కొన్నారు. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ గతేడాది రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12% పెరగడం భారత్ శక్తిని ప్రతిబింబిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని, అందులో ఏరోస్పేస్-డిఫెన్స్ రంగం కీలక భాగమని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25 కి పైగా అంతర్జాతీయ, జాతీయ స్థాయి ఏరోస్పేస్-డిఫెన్స్ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచం ముందుకు తీసుకెళ్తున్నాయని తెలిపారు.

రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతులు 2023-24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024-25 తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వ విధానాల విజయాన్ని స్పష్టంగా చూపిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఆదిభట్లలో టాటా-సాఫ్రాన్ రూ.425 కోట్ల యంత్రాంగాన్ని ఇటీవల ప్రారంభించగా, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ ప్రారంభంకానున్నట్లు వెల్లడించారు. అలాగే, మరికొన్ని ప్రపంచ దిగ్గజ సంస్థలు కూడా తెలంగాణ

## హరీశ్‌రావు బీఆర్ఎస్‌లో ఉంటూ పార్టీని మోసం చేశారు

మొదటిపేజీ తరువాయి

గట్టిగా మాట్లాడినందుకే తనను పార్టీ నుంచి బయటకు పంపారని గుర్తుచేశారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, 15 మంది ఇండిపెండెంట్లు ఎవరికి మద్దతివ్వాలని తనను అడిగితే తనకు సంబంధం లేదని చెప్పానని, అయితే వారే హరీశ్‌రావు వద్దకు వెళ్లగా 'మీ ఇష్టం' అని ఆయన సమాధానమిచ్చారని కవిత ఆరోపించారు. తాను బీఆర్ఎస్‌లో లేను కాబట్టి దూరంగా ఉన్నానని, కానీ పార్టీలో కీలక నేతగా ఉన్న హరీశ్‌రావు ఇలా వ్యవహరించడం మోసం చేయడమేనని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు పేరుకే కృష్ణార్జునులని, ట్వీట్లు చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమ ఆస్తులు పెంచుకున్నారు కానీ, పార్టీ కేడర్‌ను పెంచుకోలేదని కవిత దుయ్యబట్టారు. జగదీశ్ రెడ్డి, మదన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి వారికి వందల కోట్లు




ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒకప్పుడు కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించి పార్టీని వీడిన పద్మా దేవేందర్‌రెడ్డికి ఇప్పుడు హరీశ్‌రావు ఎందుకు మద్దతిస్తున్నారని నిలదీశారు. మరోవైపు, ప్రస్తుత ప్రభుత్వం గ్రూప్1 ఉద్యోగాల కల్పనలో విఫలమైందని, యువతకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. హరీశ్‌రావు బినామీలకు, వారి కంపెనీలకు ముఖ్యమంత్రితో సంబంధాలున్నాయని కూడా ఆమె ఆరోపించారు.

## కులతత్వ విషం చిమ్మిన వారిని తిరస్కరించారు

మొదటిపేజీ తరువాయి

ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అంతేకాదు.. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలతో పని చేసిన జాతీయ నాయకులు కూడా ఆ పార్టీ నేత చేసిన విన్యాసాలతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని నరేంద్ర మోడీ చెప్పుకొచ్చారు. ఇక, మిత్రపక్షాలకు, కార్యకర్తలకు కూడా బీహార్‌లో ఓటమి గురించి వివరించే పరిస్థితిలో ఆ పార్టీ నేతలు లేరని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. ఈవీఎంలు, ఎలక్షన్ కమిషన్, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై నిందలు వేసే సులభమైన మార్గాన్ని కనిపెట్టిందని అన్నారు. అలాగే, కులతత్వ విషాన్ని చిమ్మే వారిని ప్రజలు తిరస్కరిస్తారని చెప్పడానికి బీహార్ ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయని వెల్లడించారు. దళితులు అత్యధికంగా ఉన్న 38 స్థానాల్లో 34 సీట్లను ఎన్డీయే కైవసం చేసుకుంది, దళితులు కూడా కాంగ్రె



స్‌ను తిరస్కరించారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆర్జేడీలతో కూడిన మహాఘట్‌బంధన్ కేవలం 34 సీట్లలో మాత్రమే గెలిచింది, అధికార ఎన్డీయే 202 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి రాష్ట్రంలో రికార్డు సృష్టించింది అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పుకొచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏజేఆర్ ఫౌండేషన్

* బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి

వలిగొండ,నవంబర్ 15(సిద్దిపేట పవర్):

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి ఎల్లమ్మ నరసింహ కుమారుడు బొడ్డుపల్లి మురళి వివాహ మహోత్సవ వేడుకలు రామన్నపేటలోని జెపి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## కర్మ ఈజ్ బ్యాక్ అని నీ సొంత చెల్లే చెబుతోంది

* చింత చచ్చినా పులుపు తగ్గలేదన్నట్లు కేటీఆర్ తీరు ఉందన్న ఆది శ్రీనివాస్
* జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినా అహంకారం తగ్గలేదని విమర్శలు
* జూబ్లీహిల్స్ ప్రజల ముందు బీఆర్ఎస్ గిమ్మిక్కులు చిత్తయ్యాయని వ్యాఖ్య

తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్

"కర్మ ఈజ్ బ్యాక్" అని స్వయానా మీ చెల్లెలు చెబుతున్నారని, మీ బతుకు, మీ పార్టీ బతుకు గురించి కనీసం ఆమె చెబుతుంటే అయినా తెలుసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చింత చచ్చినా పులుపు తగ్గనట్లుగా కేటీఆర్ పరిస్థితి ఉందని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినప్పటికీ ఆయనలో అహంకారం తగ్గలేదని విమర్శించారు.

ప్రజలు ఛీకొట్టి 12 గంటలు కాకముందే మీడియా ముందుకు వచ్చి తన బలుపును చూపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ గుర్తును గాడిదపై ఎక్కించి ఊరేగించామా అంటూ అహంకారపు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఓటర్ల ముందు కేటీఆర్, బీఆర్ఎస్ గిమ్మిక్కులు చిత్తయ్యాయని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం, ఫేక్ సర్వేలతో మైండ్ గేమ్ ప్లే చేసినా ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. ఒక్క ఎన్నికలో కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ అంటున్నారని, కానీ అసెంబ్లీ ఎన్నికలు మొదలు ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌ను చిత్తు చేశామని అన్నారు. కంటోన్మెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. నోరు మూసుకుంటే కొన్నాళ్లైనా బీఆర్ఎస్ తెలంగాణలో బతుకుతుందని, లేదంటే కేటీఆర్ నోటిమాటకే బీఆర్ఎస్ మట్టికరుస్తుందని ఆది శ్రీనివాస్ అన్నారు.



## ఆడబిడ్డల వైపు చూడాలంటేనే భయపడాలి..

* మహిళా సంఘాలకు మరింత శక్తి
* అన్యాయాలపై ఆడబిడ్డలకు అండగా నిలవాలని పిలుపు
* ఇందిరా మహిళా శక్తి బలోపేతానికి నవంబర్ 19న భారీ కార్యక్రమాలు
* మహిళా సమాఖ్యలకు యూనిఫామ్ చీరలు.. సంఘాల ఐక్యతకు ప్రతీక : మంత్రి సీతక్క

తెలంగాణబ్యూరో, సిద్దిపేట పవర్

తెలంగాణ రాష్ట్రంలో మహిళా శక్తి బలోపేతానికి ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళా సమాఖ్యల సమావేశంలో ఆమె కీలక ప్రసంగం చేశారు. మహిళా శక్తి, మహిళా సంఘాల భవిష్యత్ దిశ, వారి సామాజిక పాత్రపై పలు కీలక అంశాలను వివరించారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర అభివృద్ధి మహిళల శక్తి మీదే ఆధారపడి ఉందన్నారు. కింది స్థాయి మహిళలు ఆత్మవిశ్వాసం పెంచుకుని ముందుకు సాగేందుకు మహిళా సమాఖ్యలు మార్గనిర్దేశం చేయాలని కోరారు. లోన్లు పొందడంలో, చిన్న వ్యాపారాలు ప్రారంభించడంలో, ఆర్థికంగా స్థిరపడడంలో సమాఖ్యలు మహిళలకు తోడ్పడాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి, కుటుంబాల అభ్యున్నతిలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె స్పష్టం చేశారు.

అన్యాయాలు ఎదురైన ప్రతి ఆడబిడ్డకు మహిళా సమాఖ్యలు అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. "ఆడబిడ్డల వైపు చూడాలంటేనే భయపడాలి. మహిళల ఐకమత్యం ముందు ఎవ్వరూ నిలవలేరు" అని సీతక్క చెప్పారు. గ్రామాల్లో, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళా సంఘాలు మరింత క్రియాశీలకంగా ఉండాలని ఆమె సూచించారు. "65 లక్షల మహిళా సమాఖ్య సభ్యులు పిడికిళ్లు బిగిస్తే లోకం మారిపోతుంది. చీకటి మాయం అవుతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని చెప్పారు. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా శక్తి



బలోపేతం కోసం భారీ స్థాయిలో కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. మహిళా సమాఖ్య సభ్యులకు యూనిఫామ్ చీరలు అందజేస్తామని, ఇవే మహిళా సంఘాల బ్రాండ్‌గా నిలుస్తాయని మంత్రి తెలిపారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడవద్దని, ప్రజా ప్రభుత్వం తమకు అండగా ఉంటుందని, తాను వ్యక్తిగతంగా కూడా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. మహిళలు ధైర్యంగా నిలబడి చరిత్ర సృష్టించాలని, సమ్మక్క-సారలమ్మ, రాణి రుద్రమ, ఇందిరా గాంధీలా సామర్థ్యాన్ని చాటుకోవాలని సీతక్క పిలుపునిచ్చారు.

## 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది

మొదటిపేజీ తరువాయి

పాల్పడలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నిన్న రాత్రి విజయగర్వంతో ఊరేగింపు నిర్వహించాయని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

తమ కార్యకర్తపై దాడికి పాల్పడినందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గూండాయిజం ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేటతెల్లమైందని ఆయన అన్నారు. గతంలో తాము అనేక ఉప ఎన్నికల్లో విజయం సాధించామని, అప్పుడు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని గుర్తు చేశారు. అలాంటి సమయంలో తాము కాంగ్రెస్ పార్టీ గుర్తును



గాడిద మీద ఎక్కించి ఊరేగించామా? అని ప్రశ్నించారు. ఒక ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత అహంకారమా అని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారును క్రేన్‌తో లాక్కెళ్లడం సరికాదని అన్నారు. రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలు కావడంతో ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

## కాంగ్రెస్ బలం కంటే.. నవీన్ యాదవ్ హవానే ఎక్కువ

* జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి బలం ఉంటే అజారుద్దీన్‌కు టిక్కెట్ ఎందుకివ్వలేదని ప్రశ్న
* గెలిచింది రేవంత్ రెడ్డి కాదు.. నవీన్ యాదవ్ అన్న దాసోజు శ్రవణ్
* ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై గెలిచారని ఆరోపణ



**తెలంగాణబ్యూరో, ప్రజాక్షేత్రం**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి పలు సర్వేల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ బలం కంటే నవీన్ యాదవ్ ప్రాబల్యం ఎక్కువని తేలిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే బలం ఉంటే అజారుద్దీన్‌కు తిరిగి టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గతంలో మజ్లిస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వడం ద్వారా, మీకు గెలుస్తామనే విశ్వాసం లేదని స్పష్టమవుతోందని అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా బీజేపీకి చెందిన గణేశ్‌ను తీసుకువచ్చి టిక్కెట్ ఇచ్చారని, కానీ గద్దర్ కుమార్తెకు మాత్రం టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. సొంత పార్టీలో ఉన్నవారిని విస్మరిస్తూ బీజేపీ, మజ్లిస్ పార్టీల నుంచి వచ్చిన వారికి టిక్కెట్ ఇచ్చారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి గెలవలేదని, నవీన్ యాదవ్ గెలిచారని ఆయన అన్నారు. తాను అమలు చేసిన పథకాల వల్లే గెలిచానని రేవంత్ రెడ్డి భావిస్తే అది పొరపాటు అని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉందని, గెలుపోటములు సహజమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాను కూడా బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కొడంగల్‌లో ఓడిపోయారని, ఆయన గతంలో ఎంపీగా గెలిచిన మల్కాజ్‌గిరిలో ఎందరు కార్పొరేటర్లను గెలిపించారని ప్రశ్నించారు. ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై మజ్లిస్ ఓట్లతో పాటు బీజేపీ ఓట్లను బదిలీ చేసుకోవడం ద్వారా గెలిచారని ఆయన విమర్శించారు.

## చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించిన విక్రమ్ మెరిట్ ట్యుటోరియల్స్

**సికింద్రాబాద్, నవంబర్ 15 (సిద్దిపేట పవర్):**

చాచా నెహ్రూ జయంతి సందర్భంగా విక్రమ్ మెరిట్ ట్యుటోరియల్‌స్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు కేవలం చదువుతో పాటు మానసిక ఉల్లాసం కోసం వివిధ రకాల గేమ్స్‌ను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పిల్లల సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టే విక్రమ్ మెరిట్ ట్యుటోరియల్స్ నిర్వహించిన ఈ వేడుకలు మంచి స్పందన పొందాయి.



## మృతురాలి కుటుంబానికి బియ్యం అందచేత

**చేర్యాల, నవంబర్ 15 (సిద్దిపేట పవర్)**



చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందినటువంటి గర్నపల్లి బాలమణి కొద్ది రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందారు, వారి కుటుంబానికి తమ వంతు సాయంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్,నరేష్ రెడ్డి బాల్రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 75 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బాపమని కుటుంబ సభ్యులు వారి ముగ్గురికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గర్నపల్లి చంద్రం,రవికుమార్, నవీన్ కుమార్, రాజబాబు, నరేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సీనియర్ నేత గుజ్జర్ కిరణ్ హఠాన్మరణం

**వరంగల్, నవంబర్ 15 (ప్రజా మంటలు):**



వరంగల్ సిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరీమాబాద్ కు చెందిన గుజ్జర్ కిరణ్ (49) శుక్రవారం రాత్రి హఠాన్మరణం చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కిరణ్ ఇటీవల ఆసుపత్రిలో కాలుకి సర్జరీ చేయించుకుని ఇంటికి చేరుకున్నాక అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురై చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 40 వ డివిజన్ లో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన కిరణ్ మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. 40 వ డివిజన్ కార్పొరేటర్ మరపల్లి రవి, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు మీర్జా అక్తర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కిరణ్ పార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కిరణ్ అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం కరీమాబాద్ హిందూ స్మశాన వాటికలో జరిగాయి. కిరణ్ కు భార్య శారద, కుమారుడు సాయినాథ్, కూతుళ్ళు సాహితీ,భావన ఉన్నారు.

# పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

* *డిసెంబర్ 1న బైక్ ర్యాలీ*

**సిద్దిపేట, నవంబర్, 15**



సిద్ధిపేట జిల్లా ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మలిదశ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పోలీస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి, ప్రజలపై జరుగుతున్న ఉద్యోగ, విద్యా అన్యాయాలను తట్టుకోలేక డిసెంబర్ 1న కామారెడ్డి జిల్లా సెల్ టవర్ పై నుంచి తన సర్వీస్ తుపాకీతో ఆత్మ బలిదానం చేసిన కృష్ణయ్య ముదిరాజ్ నిజమైన ఉద్యమ యోధుడు" అని పేర్కొన్నారు. కృష్ణన్న చేసిన త్యాగాన్ని నేటి తరాలు స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**డిసెంబర్ 1న బైక్ ర్యాలీ**

కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా సిద్ధిపేట జిల్లా పోలీస్ ఫోరం ఆధ్వర్యంలో డిసెంబర్ 1న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రంగధాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులతో ప్రారంభమయ్యే బైక్ ర్యాలీ, రూరల్ పోలీస్ స్టేషన్ వరకు సాగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిటైర్డ్ ఉన్నతాధికారులు, విధుల్లో ఉన్న పోలీసులు, సామాజిక ఉద్యమకారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కిసాన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ కొండం శ్రీనివాస్, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు పల్లె రాజు, న్యాయ సేవ ప్రజా పరిరక్షణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి, చిన్నకోడూరు మండల్ NHRC అధ్యక్షుడు దానబోయిన శంకర్, ఆర్. సంతోష్ కుమార్, రవి, శ్రీకాంత్, కలీం, స్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం

- **ఆలయాల్లో ప్రత్యేక పూజలు**
- **భక్తి మార్గంతో మనసు ప్రశాంతత**
- **భగవత్ కార్యాం లో భాగస్వాములు కావాలి**
- **దేశాయిపేట మెట్టు రాములు శర్మ**

**కౌడిపల్లి సిద్ధిపేట పవర్ ప్రతినిధి :-**

మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు.

ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్ పెట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి , పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు, తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గుమ్మల వెంకయ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు





## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఖబర్దార్

- **కవిత నోరు అదుపులో పెట్టుకో...**
- **కల్వకుంట్ల అనే పేరుతో నీ బతుకు...**
- **మా నాయకులను తిడితే ఊరుకొం...**
- **కెసిఆర్ పేరు చెప్పుకొని బతుకుతున్నావ్...**
- **మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్...**

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు,లపై తీవ్ర స్థాయిలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించినందుకు మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిండ్ల. ఆంజనేయులు , నాయకులు, న్యాయవాది జీవన్ రావు లు మాట్లాడుతూ...మెదక్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మెదక్ లో నిస్సిగ్గుగా..సమాజం తల దించుకునే విధంగా మాట్లాడారనీ, యావత్ తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.కవిత తిన్నింటి వాసాలు లెక్కించే విధంగా, కన్నా తల్లి లాంటి పార్టీని, పార్టీ అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావును విమర్శిస్తూ మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. మీతో ఎవరున్నారు.. ఎవరు మాట్లాడిస్తున్నారు.. అనే స్పష్టంగా అర్థమవుతుంది అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విషయమై మీరు మాట్లాడిన విధానం మీ ట్వీట్లు అవమానకర రీతిలో ఉన్నాయనీ ఎమ్మెల్సీ కవిత పై ధ్వజమెత్తారు.పార్టీ పేరు మీద పార్లమెంట్ సభ్యురాలు అయ్యారనీ, మరోసారి అవకాశం ఇస్తే మీ అవినీతి వల్ల నగల దుకాణంలో బ్లాక్ మెయిల్ చేస్తూ అడ్డమైన దందాలు చేసి ప్రజాదారణ కోల్పోయరనీ ఆరోపించారు. 2019లో బిఆర్ఎస్ పార్టీ 100 సీట్లు గెలిస్తే మీరు పోటీ చేసిన నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో మీరు ఎందుకు ఓడిపోయారనీ ప్రశ్నించారు. కన్నతల్లి లాంటి పార్టీని అటు తండ్రిని మానసిక క్షోభకు గురి చేస్తూన్నారనీ మండిపడ్డారు. ఎంపీగా ఓడిపోయి తల్లి దగ్గర వెళ్ళి ఏడిస్తే కెసిఆర్ ఎమ్మెల్సీ ఇచ్చి పార్టీ ఆదరణ చూపించారు.అలాంటి పార్టీ మీద మెదక్ వచ్చి ఇష్టం వచ్చినట్టు నోరు పారేసుకుంటారా.. జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత రాష్ట్రంలో సంతోషంగా ఉంది ఇద్దరు మాత్రమే అన్నారు. ఒకరు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాగా మరొకరు కల్వకుంట్ల కవిత అన్నారు. నీ దుర్బుద్ధి, డబ్బు ఆశ తోటి అక్రమ దందాలు ఎన్నో చేసి లిక్కర్ స్కామ్ లో చిక్కుకొని పార్టీని భ్రష్టు పట్టి నాశనం చేసింది నువ్వు కదా అని ప్రశ్నించారు.ఒకవేళ లిక్కర్ స్కాం జరగకపోయి ఉంటే అక్రమ సంపాదన మీద ధ్యాస లేకుంటే పార్టీకి చెడ్డ పేరు వచ్చేది కాదన్నారు. నీ అక్రమ సంపాదన నీ లిక్కర్ స్కాం పార్టీని దెబ్బతీశాయన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు పార్టీని కాపాడుకుంటూ పార్టీ శ్రేణులకు ధైర్యం చెబుతూ ముందుకు పోతా ఉంటే పార్టీని పలచన చేసే మాటలు మాట్లాడతావ,ఇకమీదట ఎక్కడ ఇలాంటి మాటలు మాట్లాడిన యావత్ తెలంగాణలో తగిన బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి తెచ్చుకుంటావ్నారనీ తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. కెసిఆర్ ,కేటిఆర్ హరీష్ రావు మీద దుమ్మెత్తి పోయడానికి మెదక్ వరకు రావాల అని ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న సమస్యల మీద ప్రభుత్వన్నీ డిమాండ్ చేయాల్సింది పోయి ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేయడం సిగ్గు చేటుగా ఉందనీ సోయి తప్పి మాటాడుతున్నారని ఆరోపించారు.దీంతో నీ ద్వందనీతి ఏందో అర్థమవుతుంది అన్నారు.రేవంత్ రెడ్డి మెప్పుకోసం, కాంగ్రెస్ పార్టీ మెప్పుకోసం ఇష్టం వచ్చినట్టు మాట్లాడతావ అని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఎమ్మెల్సీ కవిత పూర్తిగా అవగాహన లేదన్నారు.మెదక్ జిల్లాలో కాళేశ్వరం రాకముందు పసుపులేరు హల్దీ వాగు ఎలా ఉండే.ఇప్పుడు ఎలా ఉంది అన్నారు.హల్దీ పరివాహక ప్రాంతం మొత్తం కూడా సస్యశ్యామలమై భూగర్భ జలాలు పెరిగి అద్భుతమైన పంటలు పండుతున్నాయన్నారు.అది మరిచి కాళేశ్వరం మీద అవాక్కులు చవాకులు మాట్లాడతావా అని తీవ్ర స్థాయిలో విమర్శించారు.హరీష్ రావుకు 400 ఎకరాలు రెడ్డిపల్లి లో ఉందని అసత్యపు,అజ్ఞానపు మాటలు మాట్లాడుతున్నావనీ పేర్కొన్నారు.రెడ్డిపల్లి లో హరీష్ రావు కు 400 ఎకరాలు ఉంటే రైతులకు పంచుదాం రావాలని కవితకు సవాల్ విసిరారు. రెడ్డిపల్లి వద్ద హరీష్ రావుకు 400 ఎకరాలు ఉందని, నిరూపించకపోతే ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ప్రజలను, మీడియాను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తాం ఉందిలన్నారు. ఒకనాడు మెదక్ ఎలా ఉండే కెసిఆర్ వచ్చాక మెదక్ అభివృద్ధి ఎలా ఉందో చూసి మాట్లాడాలి అన్నారు.డబుల్ లైన్ రోడ్ తో మెదక్ అభివృద్ధి చెందింది అన్నారు.రైల్వే లైన్, జిల్లా ఎస్పీ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం, మెడికల్ కళాశాల, 100 పడకల ఆసుపత్రి ఇవన్నీ మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఉన్నప్పుడు. హరీష్ రావు నాయకత్వంలో వచ్చాయి అన్నారు. ఆ అభివృద్ధి నీకు కనపడలేదా అని ప్రశ్నించారు.ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో ప్రశ్నించకుండా, కేవలం బి ఆర్ ఎస్ పార్టీ మీద దుమ్మెత్తి పోయడానికి మెదక్ వచ్చినట్టుగా కనిపిస్తోందని అన్నారు.




## దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్ల మంజూరు..

- **నిధులు మంజూరు చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు**
- **ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక, సిద్దిపేట పవర్:**

దుబ్బాక మున్సిపల్ పరిధిలో ఉన్న 20వార్డుల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 15 కోట్లు మంజూరు చేసిందని, పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాగ నిధులు మంజూరు చేసిన సీఎం కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం క్యాంపు కార్యాలయం లో మాట్లాడుతూ...దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోనిలోని ఉన్న 20 వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసిందని, అయితే కొద్ది రోజులుగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు పెండింగ్లో ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పెండింగ్లో ఉన్న నిధులను మంజూరు చేయించడం జరిగిందని గుర్తు చేశారు. 20 వార్డులలో డ్రెయినేజీ వ్యవస్థ సమస్యలను పరిష్కరించడానికి ప్రతి వార్డుకు రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరు చేసిన నిధులతో స్థానిక మాజీ కౌన్సిలర్లు వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని రామసముద్రం చెరువు కట్ట, పెద్ద చెరువు కట్ట, ఏదుల్లా చెరువు కట్టలను సుందరీకరణం తీర్చిదిద్దేందుకు రూ. 5,5 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే డీపీఆర్ తయారు చేసి టెండర్లు వేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అదేవిధంగా ధర్మాజీపేట నుండి చేర్వాపూర్ వెళ్లే బీట్ రోడ్డు కు రూ. 4 కోట్లు మంజూరయ్యాయని, దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని రోడ్లు పూర్తిగా డ్యామేజ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్యామేజ్ అయిన రహదారుల మరమ్మత్తుల కొరకు అధికారుల దృష్టికి మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు కూడా మరమ్మతులు చేపట్టలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంచాయతీ రోడ్లు, ఆర్.అండ్ బీ రోడ్లు పూర్తి చేయాలని కోరాడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులు స్వచ్ఛమైన నీరు త్రాగాలి..!



- **తండ్రి జ్ఞాపర్థం పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహుకరణ**

**దుబ్బాక, సిద్దిపేట పవర్:**

విద్యార్థులు త్రాగునిటీ సమస్య తో బాధపడకూడదని, ప్రతి విద్యార్థి స్వచ్ఛమైన నీరు త్రాగాలని కొత్త వనజ అన్నారు. శనివారం తన తండ్రి నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలలో వాటర్ ఫిల్టర్ ను, విద్యార్థులకు మధ్యాహ్నం భోజన ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నియోజకవర్గం లోని తోగుట మండలం ఘణపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తాగునీటి కోసం పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న కొత్త వనజ పాఠశాలకు ఆర్ఓ వాటర్ ఫిల్టర్ ను వాళ్ళ నాన్న నారాయణరెడ్డి జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజన ప్లేట్లను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తొగుట మండల విద్యాధికారి వి.నరసయ్య, గుడికందుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.అంజిరెడ్డి, ఘణపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.అంజలి అతిథులుగా విచ్చేసి వాటర్ ప్యూరిఫైయర్ ప్రారంభించి ప్లేట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించిన ఉపాధ్యాయురాలు వనజ గౌరీ శంకర్ దంపతులను అభినందించడం జరిగింది. అలాగే పాఠశాలలో హ్యాండ్ వాష్ సౌకర్యం కల్పించిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఏఎసీపీ చైర్ పర్సన్ లావణ్య ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, రవీందర్, రాజ్ కుమార్, రవి, పుల్లగూర్ల రామచంద్రా రెడ్డి, నవనీత, ప్రేమల, సీఆర్పి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్, బిజెపికి బుద్ధి చెప్పిన జూబ్లీహిల్స్ ప్రజలు...

**గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల మహేందర్...**

**మెదక్ (సిద్దిపేట పవర్ ) ప్రతినిది**

జూబ్లీహిల్స్ లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీ కి బుద్ధి చెప్పిన జూబ్లీహిల్స్ ప్రజలు మెదక్ మండలం శివాయి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అకుల మహేందర్ అన్నారు. ఆయన శనివారం ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం ఉన్న నాయకత్వానికే మద్దతు ఇచ్చారు. ఇది ప్రజల విజయం...కాంగ్రెస్ పార్టీపై నమ్మకానికి నిదర్శనం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన మరింత వేగంగా ముందుకు సాగుతుంది అని పేర్కొన్నారు.అలాగే ఈ విజయానికి కష్టపడి పని చేసిన స్థానిక నేతలు, యువజన నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, ప్రతి ఓటరికి మహేందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జూబ్లీహిల్స్ విజయంతో నగరంలోనే కాదు, మొత్తం తెలంగాణలో కాంగ్రెస్ శక్తి తిరిగి మరింత బలపడింది. రాబోయే ఎన్నికల్లో కూడా ఇదే జోరు కొనసాగుతుంది అని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు...



## పేద ప్రజల సంక్షేమమే మా లక్ష్యం..!

- **దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.**

**దుబ్బాక, సిద్దిపేట పవర్:**

పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుబ్బాక నియోజకవర్గంకు చెందిన వివిధ మండలాలకు చెందిన 141మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఆపన్న హస్తంగా సీఎం సహాయనిధి పని చేస్తుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తులు ఉంటే క్యాంప్ కార్యాలయయంలో అందజేయాలని సూచించారు. ప్రభుత్వం ఏదైనా ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్సీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి...

- **విద్యార్థుల సమస్యలు పరిష్కారిస్తా**
- **ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక, సిద్దిపేట పవర్:**

మొక్కజొన్న ధాన్యాంకు సరిపడా కొనుగోలు కేంద్రాలు లేపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం మిరుదొడ్డి లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... రైతులు జాలి యంత్రాలు పని చేయడం లేదని ఇబ్బందికి గురవుతున్నామని వారం రోజులైనా ధాన్యం కొనుగోళ్లు జరగడం లేవని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మార్కెట్లో సరైన సదుపాయాలు కల్పించాలని మార్కెట్ కమిటీ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. మిరుదొడ్డి, తొగుటలో మాత్రమే మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేంద్రాలు ఉండడంతో ధాన్యం మొత్తం ఇక్కడికి రావడంతో చాలా ఇబ్బంది ఎదురవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బాకలో, దౌల్తాబాద్ లో మొక్కజొన్న దానిని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే మిరుదొడ్డిలో కూరగాయల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వంటి మామిడి మార్కెట్ కమిటీ కార్యదర్శి రేవంతును ఆదేశించారు.

* విద్యార్థుల సమస్యలు పరిష్కారిస్తా..



దుబ్బాక నియోజకవర్గంలో పలు పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యలు పరిష్కారిస్తానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ అన్నారు. తోగుట మండలం రాంపూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.. పాఠశాలలో ఉన్న సమస్యలు ప్రిన్సిపాల్ తెలిపారని అట్టి సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు సక్రమంగా మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారా.. లేదా.. అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అయన తోపాటు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

